క్లుప్తంగా

ఘనంగా గంగానమ్మ ఆలయ వార్షికోత్సవం

కిలేశపురం(ఇబ్రహీంపట్నం): మండల పరిధిలోని కిలేశపురం గ్రామంలో వేం చేసి ఉన్న గంగానమ్మ ఆలయ నాలుగో వార్షికోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. భక్తులు గ్రామంలోని బొడ్డురాయి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు. భక్తులు అమ్మ వారికి పట్టు వస్త్రాలతో సారె సమర్పించారు. ఆలయ అర్చకులు పంచామృత అభిషేకాలు, కుంకుమార్చన, విశేష పూజలు జరిపించారు. అమ్మవారి తీర్థప్రసాదాలు భక్తులు స్వీకరించారు. ఏర్పాట్లను ఆలయ కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

నేడు డయల్ యువర్ డీఎం

ఇబ్రహీంపట్నం: ఆర్టీసీ ప్రయాణికుల సమస్యలు తెలుసుకునేందుకు డయల్ యువర్ డిపో మేనేజర్ కార్యక్రమం శుక్రవారం నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ ఏ.సుబ్రహ్మణ్యం గురువారం తెలిపారు. శుక్రవారం ఉదయం 11 నుంచి 12 గంటల మధ్య 99592 25457 నంబర్‌కు ఫోన్ చేసి తమ సూచనలు, సలహాలు తెలియజేయాలన్నారు.

నూజివీడులో..

నూజివీడు: శుక్రవారం మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల వరకు డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నూజివీడు ఆర్టీసీ డీఎం సూర్యపవన్‌కుమార్ తెలిపారు. 99592 25461కు ప్రయాణికులు ఫోన్ చేసి ఫిర్యాదులు, సలహాలను తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు.

రేపు డయల్ యువర్ డీఎం

తిరువూరు: తిరువూరు ఆర్టీసీ డిపోలో శనివారం డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ వేణు తెలిపారు. ప్రయాణికులు ఉదయం 11 నుంచి 12 గంటలలోపు 99592 25465 నంబర్‌కు ఫోన్ చేసి సమస్యలు, సలహాలు తెలియజేయాలన్నారు. తిరువూరు ఆర్టీసీ బస్‌స్టేషన్ విచారణ కౌంటర్ ఫోన్ నంబరు మార్చామని, బస్సు సర్వీసుల వివరాలకు 73824 87969 నంబర్‌కు ఫోన్ చేయాలన్నారు.

వైభవంగా చర్చి ప్రతిష్ఠ మహోత్సవం

ఏ.కొండూరు: మండలంలోని చీమలపాడు గ్రామంలో గురువారం సీఎస్ఐ చర్చి నూతన దేవాలయ ప్రతిష్ఠ మహోత్సవం సీఎస్ఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చర్చిని బిషప్ కృష్ణా, గోదావరి అధ్యక్ష ఖండం డాక్టర్ తంతేపూడి జార్జికార్నిలియస్, కృష్ణా, గోదావరి డయాసిస్ ప్రెసిడెంట్ ఉమెన్ ఫెలోషిప్ తంతేపూడి జాషువా కుమారిలు ప్రారంభించి, ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే రక్షణనిధి, సీఎస్ఐ చర్చి సంఘ పెద్దలు, క్రీస్తు విశ్వాసులు పాల్గొన్నారు.

సౌత్‌జోన్ పోటీలకు విద్యార్థుల ఎంపిక

నూజివీడు: కేరళ రాష్ట్రంలో నిర్వహించే సౌత్ జోన్ అంతర్ విశ్వవిద్యాలయాల బాస్కెట్ బాల్ టోర్నమెంట్‌కు పట్టణంలోని సిద్ధార్థ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఇద్రీస్ తెలిపారు. ఈ నెల 8, 9 తేదీల్లో నూజివీడులో నిర్వహించిన కృష్ణా యూనివర్సిటీ అంతర్ కళాశాలల బాస్కెట్ బాల్ పోటీల్లో సిద్ధార్థ డిగ్రీ కళాశాల జట్టు రన్నర్‌గా నిలవగా దీనిలో ప్రతిభ చూపిన అల్లు తేజ, అల్లు సాయిరామ్ కృష్ణా యూనివర్సిటీ జట్టుకు ఎంపికైనట్లు పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్‌తో పాటు డైరెక్టర్లు గొల్లపూడి రవిబాబు, తోటకూర సాంబశివరావు అభినందించారు.

సమస్యల పరిష్కారంలో ఎస్టీయూ ముందంజ

రెడ్డిగూడెం: సమస్యలు పరిష్కారంలో ఎస్టీయూ ముందంజలో ఉందని జిల్లా ప్రధాన కార్యదర్శి జి.అనుగ్రహ ప్రసాద్ అన్నారు. ఎస్టీయూ మండల శాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. అనంతరం కుదప ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని ప్రేమావతిని, ఇటీవల రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న కృపావతిని సన్మానించారు. జిల్లా కార్యదర్శులు కె.శ్రీనివాసరావు, పి.రవి, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.అనిల్, హబీబుల్లా, నాయకులు పీ ప్రేమ్‌కుమార్, నాగరాజు, పిచ్చియ్య, శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

మైలవరం: కారును బైక్ ఢీ కొనడంతో వాహనదారుడు తీవ్రంగా గాయపడ్డాడు. మైలవరం బైపాస్ రోడ్డులో నవరాల రమణ(48) తన ద్విచక్ర వాహనంపై గురువారం వెళుతూ రోడ్డును క్రాస్ చేయబోయాడు. ఈ క్రమంలో ఎదురుగా వస్తున్న కారును ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో రమణ తీవ్రంగా గాయపడ్డాడు. సమాచారం అందుకున్న పోలీసులు క్షతగాత్రుడిని మైలవరం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

సీపీఎం ఇంటింటి ప్రచారం

కొండపల్లి(ఇబ్రహీంపట్నం): సీపీఎం ఆధ్వర్యంలో ఈనెల 15న విజయవాడలో నిర్వహించనున్న ప్రజా రక్షణభేరి సభ విజయవంతం చేయాలని ఆ పార్టీ నాయకులు కోరారు. స్థానిక నాయకుల ఆధ్వర్యంలో కొండపల్లిలోని 9, 10, 11 వార్డుల్లో నాయకులు ఇంటింటి ప్రచారాన్ని గురువారం నిర్వహించారు. కేంద్రం నల్ల చట్టాలు తీసుకువచ్చి కార్మిక రంగాన్ని నిర్వీర్యం చేసిందన్నారు. కేంద్ర వైఫల్యాలను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు.

హామీలన్నింటిని నెరవేర్చిన జగనన్నే మళ్లీ కావాలి

- ఎమ్మెల్యేలు మేకా ప్రతాప్ అప్పారావు, వసంత, రక్షణనిధి
- అట్టహాసంగా వై ఏపీ నీడ్స్ జగన్, పల్లెకు పోదాం కార్యక్రమాల ప్రారంభం



కవులూరులో డిస్‌ప్లే బోర్డును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వసంత, నాయకులు



అనుముల్లంకలో ప్రభుత్వ పథకాల బ్రోచర్ అందజేస్తున్న ఎమ్మెల్యే రక్షణనిధి

భవానీపురం(విజయవాడపశ్చిమ): రాష్ట్రంలో నాలుగున్నరేళ్లుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలోని వైఎస్సార్ సీపీ ప్రభుత్వ సుపరిపాలనలో అమలయిన సంక్షేమాభివృద్ధి పథకాలు కొనసాగాలంటే మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డే సీఎం కావాలని ప్రజల ఆకాంక్షిస్తున్నారని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ తెలిపారు. గొల్లపూడి గ్రామంలోని సచివాలయం-1లో గురువారం ఏర్పాటు చేసిన 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. తొలుత సచివాలయం-1 పరిధిలో జరిగిన సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలతో కూడిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. సీఎం వైఎస్ జగన్ ప్రజలకు ఇచ్చిన హామీల్లో ఇప్పటికే 99.5 శాతం అమలు చేసి పేదల గుండె చప్పుడు అయ్యారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ వైఎస్సార్ సీపీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ పతాకాన్ని ఎమ్మెల్యే వసంత ఆవిష్కరించారు.

గుంటుపల్లిలో..

గుంటుపల్లి(ఇబ్రహీంపట్నం): ప్రజలకు సంక్షేమ అభివృద్ధి పథకాలు అమలు జరగాలంటే ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ రావడం చారిత్రాత్మక అవసరమని ఎంపీపీ పాలడుగు జోత్స్న అన్నారు. గుంటుపల్లిలో పల్లెకు పోదాం కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. గుంటుపల్లి ఒకటో సచివాలయం పరిధిలో రూ.14.33 కోట్ల అభివృద్ధి సంక్షేమ ఫలాలు ప్రజలకు అందాయన్నారు. అభివృద్ధిపై ఫ్లెక్సీలు ప్రదర్శించారు. ఎంపీడీవో రామకృష్ణనాయక్, ఉప సర్పంచ్ చాట్రగడ్డ మేరి, పంచాయతీ కార్యదర్శి జి.మునేశ్వరరావు, మండల కన్వీనర్ బొంతా సాంబశివరావు, పీఏసీఎస్ చైర్మన్ గొర్నేని గాంధీ, మండల సచివాలయాల కన్వీనర్ కోసూరు వెంకటేష్, పాల్గొన్నారు.

నాగులూరు గ్రామంలో..

రెడ్డిగూడెం: ఆంధ్రకు జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని నాగులూరు గ్రామంలో జెడ్పీటీసీ పాలంకి విజయభాస్కరరెడ్డి ప్రారంభించారు. అనంతరం నాగులూరు సెంటర్‌లో వైఎస్సార్ సీపీ జెండాను ఎగురవేశారు. మండల పార్టీ అధ్యక్షుడు బొలగాని తిరుపతిరావు, మండల సచివాలయాల కన్వీనర్ ఉయ్యూరు భరత్‌కుమార్‌రెడ్డి, వైస్ ఎంపీపీ చాట్ల రాబర్టు, నాయకులు కుప్పిరెడ్డి వెంకటరెడ్డి, రామినేని వీరస్వామినాయుడు, సర్పంచ్ ఎం.నాగబాబు, కలకొండ రామారావు, సర్పంచ్ నూనె అప్పిరెడ్డి, కలకొండ ప్రసాద్, స్పెషల్ ఆఫీసర్ రుక్మానందరావు, ఎంపీడీవో విష్ణు ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

రూ.32 కోట్లతో అభివృద్ధి

ఇబ్రహీంపట్నం: ఒకటో సచివాలయం పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం గురువారం జరిగింది. డీబీటీ, నాన్ డీబీటీ ద్వారా జరిగిన రూ.32 కోట్లు అభివృద్ధి సంక్షేమ పథకాల గణాంకాల డిస్ ప్లే

చేసిన మేలు చెప్పే దమ్ము మాకుంది

జి.కొండూరు: వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు చేసిన మేలుని ప్రజా క్షేత్రంలో చర్చించే దమ్ము మాకుందని ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణ ప్రసాద్ అన్నారు. మండల పరిధి కవులూరు గ్రామంలో పల్లెకు పోదాం కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా గురువారం సాయంత్రం హాజరయ్యారు. ముందుగా వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమలో భాగంగా వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు అమలుపై ఏర్పాటు చేసిన డిస్‌ప్లే బోర్డులను ఆయన పరిశీలించారు. స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

బోర్డు ప్రదర్శించారు. అనంతరం శక్తినగర్‌లో వైఎస్సార్ విగ్రహం వద్ద వైఎస్సార్ సీపీ జెండా ఆవిష్కరించారు. వైఎస్సార్ సీపీ నాయకులు, వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

పనిచేసే ప్రభుత్వం మాది

అనుముల్లంక(గంపలగూడెం): మాటల్లో కాకుండా చేతల్లో చూపిన ప్రభుత్వం మాది అని తిరువూరు ఎమ్మెల్యే కే రక్షణనిధి తెలిపారు. గంపలగూడెం మండలం అనుముల్లంకలో గురువారం పల్లెకు పోదాం కార్యక్రమాన్ని ప్రారంభించారు. పంచాయతీ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రం మరింత అభివృద్ధి జరగాలంటే 2024 ఎన్నికల్లో ప్రజలు మరోసారి వైఎస్సార్ సీపీని ఆదరించాలన్నారు. ఎంపీపీ గోగులమూడి శ్రీలక్ష్మి, ఉప సర్పంచ్ అత్తునూరి మంజూష, ఎంపీటీసీ సభ్యులు గౌరసాని కమల, పార్టీ మండల అధ్యక్షుడు చావా వెంకటేశ్వరరావు, నాయకులు చెరుకు నరసారెడ్డి, గోగులమూడి చెన్నకేశవరెడ్డి, గౌరసాని శ్రీనివాసరెడ్డి, అత్తునూరి పద్మారెడ్డి, కోట దాసు, గౌరసాని రంగారెడ్డి, బాధినేని వీరబాబు తదితరులు పాల్గొన్నారు. వైఎస్సార్ విగ్రహం వద్ద పార్టీ జెండాను ఎమ్మెల్యే ఆవిష్కరించారు.

తిరువూరులో పల్లెకు పోదాం..

తిరువూరు: ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి లబ్ధిదారులకు వివరించడానికే పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తిరువూరు నగర పంచాయతీ చైర్ పర్సన్ గత్తం కస్తూరిబాయి అన్నారు. తిరువూరు 6వ సచివాలయంలో కార్యక్రమాన్ని ప్రారంభించారు. నగర పంచాయతీ కమిషనర్ బాలకృష్ణ, వార్డు కౌన్సిలర్లు తంగిరాల వెంకటరెడ్డి, కాకర్లమూడి సుందరకుమార్, పరసా శ్రీనివాసరావు, పసుపులేటి శేఖర్‌బాబు, ఏరువ ప్రకాష్‌రెడ్డి పాల్గొన్నారు.

పథకాల బోర్డు ఆవిష్కరణ

ఏ.కొండూరు: రామచంద్రాపురం గ్రామ సచివాలయ పరిధిలో వై ఏపీ నీడ్స్ కార్యక్రమాన్ని నాయకులు ప్రారంభించారు. ప్రభుత్వ, సంక్షేమ పథకాల లబ్ధి పొందిన వివరాల బోర్డును ఆవి

రూ.18.40 కోట్ల లబ్ధి

నూజివీడు: ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రానికి మళ్లీ సీఎం కావాలని ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు అన్నారు. పట్టణంలోని 16వ సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన పలు పథకాల లబ్ధిదారుల బోర్డును గురువారం ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం తిరువూరు బస్టాప్ సెంటర్‌లో వైఎస్సార్ సీపీ పతాకాన్ని ఎగురవేశారు. నాలుగున్నరేళ్లలో 16వ సచివాలయం పరిధిలో రూ.18.40 కోట్ల నగదును ప్రజలకు వివిధ పథకాల ద్వారా ప్రభుత్వం అందించిందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ డీఈ దాస్యం లక్ష్మీనారాయణ, మున్సిపల్ వైస్ చైర్మన్లు పగడాల సత్యన్నారాయణ,



నూజివీడులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు

కొమ్ము వెంకటేశ్వరరావు, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు రామిశెట్టి మురళీకృష్ణ, పట్టణ సచివాలయాల కన్వీనర్ పిల్లా చరణ్, కౌన్సిలర్లు మేకల రమాదేవి, నవుదు నాగమల్లేశ్వరరావు, నడకుదురు గిరీష్, దాసరి అప్పాజీ, సచివాలయ కన్వీనర్లు మేకల అనిల్, మిద్దే శేఖర్, నాయకులు, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ష్కరించారు. ఎంపీపీ కాలసాని నాగలక్ష్మి, జెడ్పీటీసీ భూక్య గనియా, వైస్ ఎంపీపీ గుంటక శివారెడ్డి, సర్పంచ్ ముచ్చు సీతయ్య, డి.సతీష్, ఎం.సాంబయ్య, జి.వెంకట్రావు, గోపాల్‌రావు పాల్గొన్నారు.

కాకర్లలో..

కాకర్ల(తిరువూరురూరల్): మండలంలోని కాకర్ల గ్రామంలో గురువారం పల్లెకు పోదాం కార్యక్రమం జరిగింది. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శీలం నాగనర్సిరెడ్డి గ్రామ సచివాలయంలో వివిధ సంక్షేమ పథకాల బోర్డులను ఆవిష్కరించారు. జెడ్పీటీసీ సభ్యుడు యరమల రామచంద్రారెడ్డి, ఎంపీపీ గద్దల భారతి, సర్పంచ్ రాధారుక్మిణి, ఎంపీటీసీ సభ్యురాలు బేబీ దివ్య, పీఏసీఎస్ చైర్‌పర్సన్ తాళ్లూరి నవీన్, ఈవోపీఆర్‌డీ వెంకటరత్నం, తిరువూరు ఐసీడీఎస్ ఏసీడీపీవో ఝాన్సీ, ఏడీఏ కెనడీ, ఏవో పద్మ, పంచాయతీ, సచివాలయ కార్యదర్శులు, అధికారులు పాల్గొన్నారు.

కొండపర్వలో..

కొండపర్వ(విస్సన్నపేట): మండలంలోని కొండపర్వ గ్రామంలో ఏపీకి జగనే ఎందుకు కావాలి, పల్లెకు పోదాం కార్యక్రమాలను నిర్వహించారు. సంక్షేమ పథకాల లబ్ధి వివరాల డిస్‌ప్లే ప్రదర్శించారు. పార్టీ జెండాను ఆవిష్కరించారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు, జెడ్పీటీసీ సభ్యుడు భీమిరెడ్డి లోకేశ్వరరెడ్డి, ఎంపీపీ పిల్లి మెర్సీవనజాక్షి, ఎంపీడీవో ఎస్ వెంకటరమణ, సచివాలయ కన్వీనర్ల మండల కన్వీనర్ అనుమోలు శివబాజీ, కేడీసీసీబీ డైరెక్టర్ భూక్యా రాణి, వైస్ ఎంపీపీ గాజుల శ్రీనివాసరావు, సొసైటీ అధ్యక్షుడు జి.చంద్రశేఖరరావు, సర్పంచ్ నాగమల్లేశ్వరి, ఉప సర్పంచ్ ప్రవీణ్, నాయకులు పాపారావు, సిరసాని ప్రకాష్, నెక్కళపు కుటుంబరావు, మంగయ్య, సత్యనారాయణరెడ్డి, పిల్లి రాజేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ లబ్ధి

చాట్రాయి: రాష్ట్రంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని ఏపీ కోఆపరేటివ్ యూనియన్ రాష్ట్ర చైర్మన్ దేశిరెడ్డి రాఘవరెడ్డి స్పష్టం చేశారు. మండలంలోని చనుబండ 2 గ్రామ సచివాలయంలో నిర్వహించిన పల్లెకు పోదాం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రూ 22.23 కోట్లు లబ్ధి జరిగిందని, సంక్షేమ పథకాల డిజిటల్ బోర్డును ఆవిష్కరించారు. అనంతరం నూరం పాలెం గ్రామంలో వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. సర్పంచ్ విస్సంపల్లి జ్యోతి, ఎంపీటీసీ దార్ల సోనీ ఆనంద్, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మిద్దె బాలకృష్ణ, నాయకులు చెలికాని బాబ్జీ, దిరిశాల చినబాబు, జల్లేపల్లి పరమేశ్వరరావు, వంకిణి వెంకటేశ్వరరావు, పొగడపూల శివ, వాసు, ఈవోపీఆర్‌డీ మురళీకృష్ణ, వలంటీర్లు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలు జగన్‌కే సాధ్యం

నూజివీడు: సంక్షేమంతో పాటు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడపగలిగిన సత్తా కేవలం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే ఉందని జెడ్పీ వైస్ చైర్మన్ గుడిమళ్ల కృష్ణంరాజు పేర్కొన్నారు. మండలంలోని ముక్కొల్లుపాడులో పల్లెకు పోదాం కార్యక్రమాన్ని, ఆంధ్రాకి జగనే ఎందుకు కావాలి కార్యక్రమాలను గురువారం నిర్వహించారు. సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన పథకాల లబ్ధిదారుల వివరాలు తెలిపే బోర్డును ఆవిష్కరించారు. ఎంపీపీ ఆరేపల్లి శిరీష మాట్లాడుతూ ముక్కొల్లుపాడు గ్రామస్తులకు రూ.19.08 కోట్ల లబ్ధి చేకూరిందన్నారు. పార్టీ జెండాను ఆవిష్కరించారు. సర్పంచ్ కంచర్ల సుబ్బలక్ష్మి, ఎంపీటీసీ కోండ్రుపాటి అన్నమ్మ, ఎంపీడీవో వీవీ విజయ్‌కుమార్, విద్యా మౌలిక సదుపాయాల సంస్థ డైరెక్టర్ కలగర వెంకటేశ్వరరావు, ఆరేపల్లి రాంబాబు పాల్గొన్నారు.

మళ్లీ జగన్ రావాలి

ఆగిరిపల్లి: ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందాలంటే మళ్లీ సీఎంగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రావాలని జెడ్పీటీసీ పిన్నిబోయిన వీరబాబు అన్నారు. ఆగిరిపల్లి సచివాలయం-2 పరిధిలో పల్లెకు పోదాం కార్యక్రమాన్ని, ఆంధ్రాకు జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని గురువారం జెడ్పీటీసీ ప్రారంభించారు. సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. రూ.39.72 కోట్ల లబ్ధి చేకూరిందన్నారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు పలగాని నరసింహారావు జెండా ఆవిష్కరించారు. వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి మచ్చ హరిబాబు, జిల్లా ఉపాధ్యక్షురాలు సుజన కుమారి, ఎంపీడీవో శంకర్రావు, ఎంపీటీసీలు సాదం గోపి, సంశున్ బేగం, నాయకులు గొళ్ల ఇస్సాకు, చిమటా శ్రీనివాసరావు, షేక్ సుభాని, నాగుల మీరా, షేక్ బాషా పాల్గొన్నారు.

గ్రామగ్రామాన సంక్షేమ విప్లవం

ముసునూరు: జగనన్న ప్రభుత్వంలో గ్రామగ్రామాన సంక్షేమ విప్లవం కొనసాగుతుందని జెడ్పీటీసీ సభ్యుడు డా.వరికూటి ప్రతాప్, ఎంపీపీ రాజానాయన పేర్కొన్నారు. ఆంధ్రాకు జగన్ ఎందుకు కావాలి కార్యక్రమంలో భాగంగా మండలంలోని సూరేపల్లిలో ఎంపీడీఓ జి.రాణి అధ్యక్షతన పల్లెకు పోదాం కార్యక్రమం గురువారం నిర్వహించారు. గ్రామానికి ప్రత్యక్ష నగదు రూపంలో రూ.11,10,89,801, పరోక్ష నగదు ప్రయోజన రూపంలో రూ.4,28,42,583 అందాయన్నారు. డిజిటల్ బోర్డును జెడ్పీటీసీ, ఎంపీపీ, నేతలు ప్రారంభించారు. వైఎస్సార్ సీపీ గ్రామ అధ్యక్షుడు కొల్లి రామాంజనేయులు, మాజీ సర్పంచ్ కొల్లి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో నేతలు పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. స్టేట్ హిస్టరీ అకాడమీ డైరెక్టర్ స్వరూపరాణి, సీనియర్ నేత రాపర్ల సుబ్బారావు, ఉప్పలపాటి వెంకటేశ్వరావు, ఊరకరణం నాగరాజు, లంకా జోజి, శివ, విక్టర్, చంటి, వ్యవసాయాధికారి మధుమోహన్, కార్యదర్శి యోహాను, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

ఆర్బీకేలతో అన్నదాతలకు సత్వర సేవలు

కాకర్ల(తిరువూరురూరల్): గ్రామస్థాయిలోనే అన్నదాతలకు సత్వర సేవలందించేందుకే రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తిరువూరు ఎమ్మెల్యే కె.రక్షణనిధి అన్నారు. మండలంలోని కాకర్లలో కొత్తగా నిర్మించిన రైతు భరోసా కేంద్ర భవనాన్ని ఎమ్మెల్యే గురువారం ప్రారంభించారు. గతంలో రైతులు వ్యవసాయశాఖ సూచనలు, సలహాలు పొందడానికి, విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల కొనుగోలుకు మండల కేంద్రానికి వెళ్లావలసి వచ్చేదని, రైతుల కష్టాలు గుర్తించిన ప్రభుత్వం ఆర్బీకేల ఏర్పాటుకు శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు, భూసార పరీక్షలు, విత్తన శుద్ధి, నీటి యాజమాన్యంలో మెలకువలను రైతులు ఆర్బీకేల్లోనే పొందే అవకాశం ఉందని చెప్పారు. ఎంపీపీ గద్దల భారతి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శీలం నాగనర్సిరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు యరమల రామచంద్రారెడ్డి, పీఏసీఎస్ చైర్‌పర్సన్ తాళ్లూరి నవీన్‌కుమార్, సర్పంచ్ రాధారుక్మిణి, ఎంపీటీసీ సభ్యురాలు బేబీ దివ్య, ఏడీఏ కెనడీ, ఏవో పద్మ పాల్గొన్నారు.




శిలాఫలకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే రక్షణనిధి

జల వనరులను రాబోయే తరాలకు అందించాలి

నూజివీడు: జల వనరులను రాబోయే తరాలకు అందించాల్సిన బాధ్యత నేటి తరంలో ప్రతి ఒక్కరిపై ఉందని మున్సిపల్ కమిషనర్ సయ్యద్ అబ్దుల్ రషీద్ పేర్కొన్నారు. స్థానిక పురపాలక సంస్థ పరిధిలో మెప్మా ఆధ్వర్యంలో గురువారం జల్ దివాలీలో భాగంగా వాటర్ ఫర్ ఉమెన్, ఉమెన్ ఫర్ వాటర్ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నీటిని పొదుపుగా వినియోగించాలని, ముఖ్యంగా దీనిపై మహిళలు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఇంటి వద్ద నీటి వృథాను అరికట్టడంలో మహిళలే ప్రధాన పాత్ర పోషించాలని సూచించారు. ప్రతి ఇంటి ఆవరణలో ఇంకుడు గుంట ఉండేలా చూసుకోవాలని, దీని వల్ల వృథా నీటిని భూమిలోకి వెళ్లేలా చేయవచ్చన్నారు. మంచినీరు సరఫరా, శుభ్రత తదితర విషయాలను వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ డీఈ దాస్యం లక్ష్మీనారాయణ, సిటీ మిషన్ మేనేజర్ ఆనంద్, ఆర్పీలు, స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొన్నారు.

న్యాయ సేవలను ప్రజలు పొందాలి

మైలవరం: సమాజంలో సామాన్య ప్రజలు న్యాయ సేవలను ఉపయోగించుకోవాలని జడ్జి, న్యాయ విజ్ఞాన సదస్సు చైర్‌పర్సన్ మద్దిబోయిన శైలజ తెలిపారు. మైలవరం జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రాంగణంలో గురువారం న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న జడ్జి శైలజ మాట్లాడుతూ.. సమాజంలోని పేద, సామాన్య, సగటు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా సుప్రీం కోర్టు 1987 సంవత్సరంలో ఒక చట్టం తీసుకొచ్చిందని, 1995 సంవత్సరంలో జాతీయ న్యాయ సేవా దినోత్సవంగా నవంబర్ 9ని ప్రకటించారన్నారు. వార్షిక ఆదాయం రూ.లక్ష లోపు ఉన్న వారికి కేసుల్లో న్యాయవాదిని నియమించి, న్యాయం అందే విధంగా చట్టాలున్నాయని చెప్పారు. మైలవరం బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బుద్ధవరపు వెంకట్రావు అధ్యక్షతన జరిగిన సదస్సులో అధ్యక్షురాలు పావులూరి పద్మశ్రీ, సీనియర్ న్యాయవాదులు వీవీ కిశోర్, మాదు ఆంజనేయులు, ముల్లంగి రవికుమార్, రావూరి రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబర్ 9న జరుగు జాతీయ లోక్ అదాలత్‌ను జయప్రదం చేయాలని తెలిపారు.



మైలవరంలో మాట్లాడుతున్న జడ్జి శైలజ

బాణసంచా దుకాణాల ఏర్పాటుకు స్థలాల పరిశీలన

మైలవరం: దీపావళి బాణసంచా సామగ్రి విక్రయాలకు షాపులు ఏర్పాటులో వ్యాపారస్తులు అప్రమత్తంగా ఉండాలని ఏసీపీ ఎం.రమేష్ తెలిపారు. బాణసంచా దుకాణాల ఏర్పాటుకు గురువారం స్థలాలను పరిశీలించారు. అనంతరం సీపీ టీకే రాణా ఆదేశాల మేరకు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో వ్యాపారస్తులతో సమావేశం నిర్వహించారు. గ్రామానికి దూరంగా షాపులు ఏర్పాటు చేసుకోవాలని, రెవెన్యూ, ఫైర్ స్టేషన్, ఎలక్ట్రిసిటీ అధికారుల నుంచి అన్ని అనుమతులు తప్పని సరిగా తీసుకోవాలన్నారు. దుకాణాల వద్ద మంటలు ఆర్పే పరికరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మైలవరం, జి.కొండూరు పోలీస్ స్టేషన్ల పరిధిలో స్థలాలు పరిశీలించారు. కార్యక్రమంలో మైలవరం, జి.కొండూరు, రెడ్డిగూడెం మండలాల ఎస్ఐలు, మైలవరం సీఐ, వ్యాపారస్తులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లకు ఏర్పాట్లు చేయాలి

ఆర్డీవో మాధవి

తిరువూరు: ఖరీఫ్ వరి దిగుబడులు ఆశాజనకంగా ఉన్నందున ధాన్యం కొనుగోళ్లకు రైతు భరోసా కేంద్రాల్లో ఏర్పాట్లు చేయాలని తిరువూరు ఆర్డీవో మాధవి ఆదేశించారు. తిరువూరు వాహినీ కాలేజీలో పీఏసీఎస్ కార్యదర్శులు, రెవెన్యూ, వ్యవసాయ సిబ్బందితో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆర్డీవో ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై సూచనలిచ్చారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకనుగుణంగా రైతులు తమ ధాన్యాన్ని ఈ కేంద్రాల్లో విక్రయించడానికి సిబ్బంది కృషి చేయాలన్నారు. మద్దతు ధర, తేమ శాతం వివరాలను రైతులకు కనిపించే విధంగా ప్రదర్శించాలని తెలిపారు. తిరువూరు తహసీల్దార్ సురేష్‌బాబు, వ్యవసాయాధికారి పద్మ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లలో నిబంధనలు పాటించాలి


గంపలగూడెం: ధాన్యం కొనుగోలు చేసే సిబ్బంది కచ్చితంగా నిబంధనలు పాటించాలని సివిల్ సప్లయ్ డీఎం జి.వెంకటేశ్వరరావు ఆదేశించారు. గంపలగూడెం వైఎస్సార్ క్రాంతి పథం కార్యాలయంలో గురువారం ధాన్యం కొనుగోళ్లపై సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. 17 శాతం తేమ ఉన్న ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేయాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో క్వింటా ధర ఏ గ్రేడ్‌కు రూ.2,203, సాధారణ రకం రూ.2,183 ప్రభుత్వం నిర్దేశించిందన్నారు. కొనుగోలుకు సంబంధించి రిజిస్ట్రేషన్ ప్రక్రియ, తేమ శాతం చూపే విధానం, గోనె సంచుల సరఫరా తదితర అంశాలను వివరించారు. రైతులు నిబంధనల ప్రకారం ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు. తహసీల్దార్ బాలకృష్ణారెడ్డి, వ్యవసాయ అధికారి బి.సాయిశ్రీ, వీఏఏలు, వీహెచ్ఏలు, టీఏలు, ఎంపీఈవోలు, సొసైటీ సీఈవోలు పాల్గొన్నారు.



గంపలగూడెంలో అవగాహన కల్పిస్తున్న డీఎం వెంకటేశ్వరరావు

పీహెచ్‌సీ భవన నిర్మాణ పనుల పరిశీలన

ఆగిరిపల్లి: ఆగిరిపల్లిలో నూతనంగా నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాన్ని ఏలూరు జిల్లా డీఎంహెచ్‌వో డాక్టర్ శారా శర్మిష్ఠ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణం చేపట్టాలన్నారు. నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తర్వాత తాత్కాలికంగా కొనసాగుతున్న పీహెచ్‌సీ వద్ద కొద్దిసేపు గర్భిణులతో మాట్లాడారు. మధ్యాహ్నం వేళ ఆస్పత్రికి వచ్చే గర్భిణులకు భోజనం, పౌష్టికాహారం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నూగొండపల్లి గ్రామంలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించి విద్యార్థులకు వండుతున్న ఆహార పదార్థాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ జగన్మోహనరావు, వైద్య సిబ్బంది ఉన్నారు.



ఆగిరిపల్లిలో గర్భిణులతో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో డాక్టర్ శర్మిష్ఠ

విద్యార్థులకు పోటీలు

తిరువూరు: గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా స్థానిక గ్రేడ్-1 శాఖా గ్రంథాలయంలో గురువారం విద్యార్థులకు 'స్వాతంత్ర్య ఉద్యమంలో గ్రంథాలయాల పాత్ర' అంశంపై వక్తృత్వ, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ నెల 14 నుంచి ప్రారంభమయ్యే వారోత్సవాల్లో విజేతలకు బహుమతులు అందజేస్తామని గ్రంథాలయాధికారి పద్మావతి తెలిపారు. పోటీల్లో పలు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.